# ప్రైవేటు కాలేజీల్లో బీఫార్మసీ విద్యార్థులకు ఊరట

» ఈ నెల 27నుంచి మళ్లీ పరీక్షలు

హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ఫార్మసీ కళాశాలల్లో బీఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎట్టకేలకు ఊరట లభించింది. నవంబరులో బంద్ కారణంగా రెగ్యులర్ పరీక్షలు రాయలేకపోయిన విద్యార్థుల కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని జేఎన్‌టీయూ నిర్ణయించింది. ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల కోసం నవంబర్‌లో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. అయితే, జేఎన్‌టీయూహెచ్ పరీక్షలను వాయిదా వేయకపోవడంతో.. సుమారు 80కి పైగా కళాశాలల్లో చదువుతున్న వేలాదిమంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. తమ ప్రమేయం లేకుండా రెగ్యులర్ పరీక్షలకు గైర్హాజరు అయినట్లు జేఎన్‌టీయూ ప్రకటించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆగ్రహం వ్యక్తమైంది. దీంతో దిగివచ్చిన జేఎన్‌టీయూ.. 27, 29తేదీల్లో మొదటి సంవత్సరం సెకండ్ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు పస్ట్ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని సోమవారం ప్రకటించింది.

# 'ఉన్నత' సంస్కరణలతో ఆదర్శంగా నిలుస్తాం

గవర్నర్‌కు వార్షిక నివేదిక అందజేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్

నివేదికను ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

సొమ్మి, హైదరాబాద్: ఉన్నత విద్యలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని, దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి.. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు వివరించారు. ఏడాది కాలంలో మండలి చేపట్టిన ప్రణాళికలు, కార్యక్రమాల వార్షిక నివేదికను సోమవారం ఆయన గవర్నర్‌కు అందజేశారు. మండలి అమలు చేస్తున్న సంస్కరణలను ఆ నివేదికలో పొందుపర్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా సిలబస్ మార్పులు, సాధారణ డిగ్రీలకు నైపుణ్యం మేళవించే సరికొత్త ఆలోచనలకు తెలంగాణ ఆదర్శంగా నిలవబోతోందని పేర్కొన్నారు. డిగ్రీ కోర్సులో సాంకేతిక నైపుణ్యం పెంచే దిశగా సిలబస్‌లో మార్పులు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా కోర్సుల రీడిజైన్‌పై మండలి విస్తృతస్థాయి కసరత్తు చేపట్టిన విషయాన్ని బాలకిష్టారెడ్డి ఆ నివేదికలో వివరించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ మహమూద్ ఉన్నారు.

**భారతీయ సంస్కృతిని ప్రచారం చేయాలి: వీసీలకు గవర్నర్ సూచన**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యా సంస్థల్లో భారతీయ సంస్కృతిని విస్తృతంగా ప్రచారంలోకి తీసుకొచ్చిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విశ్వవిద్యాలయాల వీసీలకు సూచించారు. లోక్ భవన్‌లో శనివారం వీసీలు, ఉన్నత విద్యామండలి అధికారులతో ఆయన భేటీ అయ్యారు. సొసైటీ ఫర్ ద ప్రమోషన్ ఆఫ్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చర్ అమాంగ్స్ట్ యూత్ (స్ట్రిక్ట్ మ్యూజ్) కార్యక్రమంలో భాగంగా యువతలో సాంస్కృతిక కార్యక్రమాల వల్ల ప్రయోజనాలను ఆయన వివరించారు.

# విద్యార్థుల ప్రయోజనాలకు పెద్దపీట: రెక్టార్

శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కేవీఆర్, ప్రిన్సిపల్ నరసింహారెడ్డి

కూకట్‌పల్లి: విద్యార్థుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నట్లు జేఎన్‌టీయూ రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ సహకారంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నిర్వహించనున్న గేట్(గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్) శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ డా.కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డా.జీవీ.నరసింహారెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు గేట్‌లో సత్తాచాటాలని అన్నారు. ఏస్ అకాడమీ చైర్మన్ వైవీ గోపాలకృష్ణ మూర్తి, వైస్ చైర్మన్ అయూబ్‌ఖాన్, వర్సిటీ ఎస్సీఎస్టీ సెల్ సమన్వయకర్త క్రాంతికుమార్ పాల్గొన్నారు.

# రేపు ప్రవేశ పరీక్షల కన్వీనర్ల భేటీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షల (సెట్స్) కన్వీనర్ల సమావేశం ఈనెల 7వ తేదీన రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి సమక్షంలో నిర్వహించనున్నారు. వచ్చే మే నెలలో జరిగే 7 ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లను సన్నద్ధం చేసేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నారు.

# TGCHE submits year report to Governor

**The Hindu Bureau**
HYDERABAD

Telangana Council of Higher Education (TGCHE) Chairman V. Balakista Reddy submitted a report on the initiatives and reforms taken by it to Governor Jishnu Dev Varma at Lok Bhavan on Monday (January 05).

The report covering developments from October 2024 to December 2025 present an overview of the policy interventions, academic reforms, governance initiatives, and student measures in alignment with the State government and the Centre's National Education Policy (NEP)-2020, an official release stated.

Mr. Balakista Reddy, it said, highlighted key measures such as the State-wide revision of undergraduate curricula, transparent conduct of CETs, and strengthening of Degree Online Services Telangana (DOST) admissions, steps towards academia-industry collaborations, among other.

Governor Jishnu Dev Varma with TGHE Chairman V Balakista Reddy on Monday.

Further, the Chairman of TGCHE explained the advisory contributions it made to the State government on faculty service conditions, establishment of new universities and institutions, expansion of RGUKT campuses, and initiatives aimed at inclusivity, skill development, and employability of students in the State.

# జేఎన్‌టీయూహెచ్‌లో ఉచిత 'గేట్' శిక్షణ ప్రారంభం

- ఏస్ అకాడమీ సహకారంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అద్భుత అవకాశం
- రూపాయికే అనుబంధ కళాశాలల విద్యార్థులకూ శిక్షణ: ప్రొఫెసర్ వై.వి.గోపాలకృష్ణమూర్తి

కూకట్‌పల్లి, నవభారత ప్రతినిధి, జనవరి 5 & జేఎన్‌టీయూహెచ్‌లోని ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో క్యాంపస్ విద్యార్థుల కోసం విద్యాలయ చేసిన ఉచిత గేట్ (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్) శిక్షణా తరగతులు సోమవారం ప్రసంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని ప్రముఖ ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ 21 రోజుల శిక్షణ కార్యక్రమం.. మధ్యాహ్నం 2నుంచి 5 వరకు ప్రత్యేకంగా సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు కొనసాగనుంది. ఈ శిక్షణకు మొత్తం 175 మంది విద్యార్థులు ఎంపికై కాగా, అందులో 110 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులే కావడం విశేషం. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ 21 రోజుల పాటు పూర్తి ఏకాగ్రతతో శిక్షణను వినాలి. గరిష్ట ప్రయోజనం పొందాలని ఆకాంక్షించారు. వర్సిటీ రిజార్డ్ డాక్టర్ వి.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అధ్యయనికి వర్సిటీ ఎప్పుడూ ముందుంటుందని. శిక్షణ సమయంలో విద్యార్థులు సెల్‌ఫోన్లకు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. కరోనా మహమ్మారి తర్వాత ఇప్పుడిక మళ్లీ ఆలాంటి సువర్ణావకాశం రావడం సంతోషకరమని యూనీవర్సిటీహెచ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి పేర్కొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో మందుకు సాగాలి

ముఖ్య అతిథిగా పాల్గొనిన ఏస్ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వై.వి.గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత, నిత్య విద్యార్థి అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రాంబాబుకర్ చిత్రపటానికి నేతలు.. జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని ఇతర అనుబంధ కళాశాలల విద్యార్థులకు ప్రైజ్ కేటింగ్ ఒక్క రూపాయి నామమాత్రపు రుసుముతో గేట్ శిక్షణ అందిస్తామని ఆయన ప్రకటించారు.

**మర్యాద, ఆప్టిట్యూడ్ కీలకం..**

ఏస్ అకాడమీ ప్రో వైస్ చైర్మన్ డాక్టర్ పి.అయూబ్ ఖాన్ మాట్లాడుతూ.. గేట్ పరీక్షలో మార్కులే ఆప్టిట్యూడ్ విభాగాల నుంచే సగటున 28 మార్కులు వస్తాయని తెలిపారు. ఇటీవల ఏర్పాటు చేసిన విభాగాలపై సుమారు 40శాతం మార్కులు వాటిలో ప్రభావం కలగ సంస్థల్లో జరిగాయి లేదా ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు పొందవచ్చన్నారు. ఏపని చదవాలి, ఎలా చదవాలి అనే అంశాలపై సృష్టమవ్వడ, ఆన్‌లైన్ మాక్ టెస్టులు రాయాలంటే విద్యార్థులను సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.రాంబాబుకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏస్ అకాడమీ విద్యార్థులకు పస్టీలీ తరఫున ఘనంగా సత్కరించారు.

www.navabharat.com

ఎసీ ఎస్సీకలపై ఇరువురు కాసేపు చర్చించారు.

నీయూఎస్, అస్రార్, సోహీ, షహీన్, ఆశీర్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూలో 'గేట్' ఫ్రీ కోచింగ్ ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ క్యాంపస్ విద్యార్థులకు గేట్ ఉచిత కోచింగ్ సోమవారం ప్రారంభమైంది. యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో, ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ ఇస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూ రెక్టార్ విజయ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతోపాటు ఇతర వర్గాల్లోని పేద విద్యార్థుల కోసం. అవసరమైన కార్యక్రమాలను నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందన్నారు. 175మంది విద్యార్థులు ఎంపికకగా పేర్కొనగా ఇందులో 110 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులే కావడం విశేషం. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ 21 రోజుల పాటు పూర్తి ఏకాగ్రతతో శిక్షణను వినాలి. గరిష్ట ప్రయోజనం పొందాలని ఆకాంక్షించారు. వర్సిటీ రిజార్డ్ డాక్టర్ వి.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అధ్యయనికి వర్సిటీ ఎప్పుడూ ముందుంటుందని. శిక్షణ సమయంలో విద్యార్థులు సెల్‌ఫోన్లకు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. కరోనా మహమ్మారి తర్వాత ఇప్పుడిక మళ్లీ ఆలాంటి సువర్ణావకాశం రావడం సంతోషకరమని యూనీవర్సిటీహెచ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి పేర్కొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో మందుకు సాగాలి

ముఖ్య అతిథిగా పాల్గొనిన ఏస్ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వై.వి.గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత, నిత్య విద్యార్థి అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రాంబాబుకర్ చిత్రపటానికి నేతలు.. జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని ఇతర అనుబంధ కళాశాలల విద్యార్థులకు ప్రైజ్ కేటింగ్ ఒక్క రూపాయి నామమాత్రపు రుసుముతో గేట్ శిక్షణ అందిస్తామని ఆయన ప్రకటించారు.

**మర్యాద, ఆప్టిట్యూడ్ కీలకం..**

ఏస్ అకాడమీ ప్రో వైస్ చైర్మన్ డాక్టర్ పి.అయూబ్ ఖాన్ మాట్లాడుతూ.. గేట్ పరీక్షలో మార్కులే ఆప్టిట్యూడ్ విభాగాల నుంచే సగటున 28 మార్కులు వస్తాయని తెలిపారు. ఇటీవల ఏర్పాటు చేసిన విభాగాలపై సుమారు 40శాతం మార్కులు వాటిలో ప్రభావం కలగ సంస్థల్లో జరిగాయి లేదా ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు పొందవచ్చన్నారు. ఏపని చదవాలి, ఎలా చదవాలి అనే అంశాలపై సృష్టమవ్వడ, ఆన్‌లైన్ మాక్ టెస్టులు రాయాలంటే విద్యార్థులను సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.రాంబాబుకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏస్ అకాడమీ విద్యార్థులకు పస్టీలీ తరఫున ఘనంగా సత్కరించారు.



ఏపరకు ఉచిత శిక్షణ కొనసాగనుందని రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావుయ తెలిపారు. ఆరోగ్య విరామం తర్వాత జేఎన్‌టీయూలో తిరిగి ప్రారంభమైన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని క్యాంపస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి. ఎస్సీ, ఎస్టీ సెల్ సమన్వయకర్త క్రాంతికిరణ్ కోరారు. ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ చైర్మన్ గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ యూనివర్సిటీకి అనుబంధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న (నుల్లాపూర్, మంథని, జగిత్యాల, వనపర్తి, సిరిసిల్ల, మహబూబాబాద్, పాలేరు జేఎన్‌టీయూ) ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు కూడా ఉచిత గేట్ కోచింగ్ ఇస్తామని ప్రకటించారు. వైస్ చైర్మన్ అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూహెచ్లో ఉచిత 'గేట్' శిక్షణ

**ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సువర్ణావకాశం**
**ఏస్ అకాడమీ సహకారంతో 21 రోజుల కోచింగ్**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : విద్యార్థులు ఏకాగ్రతతో శిక్షణ పొంది గరిష్ట ప్రయోజనం పొందాలని, ఈ 21 రోజులు క్రమశిక్షణతో లక్ష్యం వైపు పయనించాలని జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వర రావు సూచించారు. జేఎన్టీయూహెచ్ ఎస్సీ/ఎస్టీ సెల్, ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన ఉచిత గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) కోచింగ్ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రిజిస్ట్రార్ మాట్లాడుతూ శిక్షణను సమిరాయ చేసుకున్న విద్యార్థులను అభినందించారు. రిజర్ర్ కె. విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం అన్ని రకాల సౌకర్యాలు, కార్యక్రమాలు అందించడానికి విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కోచింగ్ సమయంలో విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. 2020 మహమ్మారి తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం ఈ కార్యక్రమం పునఃప్రారంభం కావడం హర్షణీయమని, యూనీఈఎస్టీహెచ్ ప్రిన్సిపాల్ జి.వీ. నరసింహారెడ్డి పేర్కొన్నారు.అతిథిగా విచ్చేసిన ఏస్ అకాడమీ చైర్మన్ వైవీ. గోపాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిరంతర అధ్యయనశీలతను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ/ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్ అధ్యక్షత మేరకు జేఎన్టీయూహెచ్ ఇతర అనుబంధ కళాశాలల విద్యార్థులకు కూడా కేవలం ఒక్క రూపాయి నామమాత్రపు రుసుముతో ఈ శిక్షణ ప్రయోజనాలను అందిస్తామని ఆయన ప్రకటించారు. అకాడమీ వైస్ చైర్మన్ పి. అయూబ్ ఖాన్ మాట్లాడుతూ గేట్లో కీలకమైన ఆప్టిట్యూడ్ ఈ శిక్షణ ప్రణాళిగా సాగుతుందని, ఇది అన్ని విభాగాల విద్యార్థులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ రెండు అంశాల్లోనే 28 మార్కులు సాధించే అవకాశం ఉందని, గతంలో 40 మార్కులు సాధించిన వారికి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు, ఐఐటీల్లో ప్రవేశాలు లభించాయని గుర్తుచేశారు. అన్లైన్ సిమ్యులేటెడ్ పరీక్షల ద్వారా అసలైన గేట్ అనుభూతిని పొందాలని సూచించారు. ప్రిబవరి 2 వరకు సాగే ఈ కార్యక్రమంలో మొత్తం 175 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. కార్యక్రమంలో సెల్ కో-ఆర్డినేటర్ టి. క్రాంతి కిరణ్ వందన సమర్పణ చేశారు.